# 33

# ఆత్మను పరిచయం చేయుట

"ఆత్మ" అనే పదము (*pneuma*) – కొన్నిసార్లు చిన్న "ఆ" అయితే సాధారణంగా పెద్ద **"ఆ"**తో – రోమా 8లో 20కంటె ఎక్కువసార్లు కన్పిస్తుంది. పెద్ద **"ఆ"**తో కన్పించినప్పుడు, ఆ పదం పరిశుద్ధాత్మను సూచిస్తుంటుంది. ఎందుకంటె ఆత్మయు ఆయన పనియు రోమా 8లో ప్రాముఖ్యమై ఉన్నందున, పరిచయపు స్టడీ అవసరమయ్యింది.

పరిశుద్ధాత్మ ఎవరు, ఆయన ఏమి చేస్తారు అనే విషయం అనేకులకు తేటైన గ్రహింపు లేకుండపోయింది. KJV "Holy Ghost" అని ఉపయోగిస్తుంది (రోమా 5:5; 9:1; 14:17; 15:13, 16). "Ghost" అనేది "ఆత్మ" అనే భావమే కలిగియుంది. "ghost" అంటే భూతమని భయపడే భావాలున్నాయి. "యెముకలును మాంసమును భూతమున కుండవు" (లూకా 24:39). ఏదియెలాగున్నా, "దేవుడు ఆత్మ" (యోహాను 4:24). దేవుని గూర్చిన మానసిక భావన నీకుందా? ఆలాగైతే ఆలాటి భావనను పరిశుద్ధాత్మవైపు మరల్చు. నీ గ్రహింపులో పెద్ద గంతువేసినట్టౌతుంది.

సమస్య ఏమంటే, లేఖనాల్లో పరిశుద్ధాత్మకు తనదైన పేరు ఒకటి యివ్వబడలేదు. దేవుడు (తండ్రియైన) పాత నిబంధనలో పలు విధములైన పేర్లతో తెలియబడ్డాడు; యేసు (కుమారుడు) యేసు, క్రీస్తు, *Logos* వగైరా పేర్లతో పిలువబడ్డాడు. అయితే పరిశుద్ధాత్మ వర్ణనతో కూడిన పేర్లతో పిలువబడ్డాడు. "పరిశుద్ధాత్మ" అనేది కూడ "ఆత్మ పరిశుద్ధమైనవాడు [*hagios*]" అనే భావంతోనే సూచింపబడ్డాడు. ఇందులో ప్రత్యేకత ఏమీ లేదు ఎందుకంటే దేవుడు కూడ ఆత్మయే, ఆయన పరిశుద్ధుడు. లోకానికి రాకముందు యేసు కూడా ఆత్మ రూపియే. రోమా 8లో పరిశుద్ధాత్మ – దేవుని ఆత్మ, క్రీస్తు ఆత్మ అని కూడ పిలువబడ్డాడు. మరల యివి కేవలం వర్ణించడానికి సంబంధించిన పదాలే. పరిశుద్ధాత్మ "పేరు" అని మనం తలంచేది ఎందుకు యివ్వబడలేదో నాకు తెలియదు. తన ఉద్దేశం తన్నుతాను బయలుపరచుకొనడం కానందువలన కాబోలు. పాత నిబంధనలో, ఆయన తండ్రిని బయలుపరచాడు; క్రొత్త నిబంధనలో ఆయన కుమారుని బయలుపరచాడు. పరిశుద్ధాత్మ ఎల్లప్పుడును background (తెర వెనుకనే) పని చేశాడు.

ఆత్మను గూర్చి సమస్తాన్ని మనం ఎరుగం – గాని కొన్ని సంగతులు మం ఎరుగగలం. ఈ క్లుప్త పఠనంలో, ఆయన గుణ లక్షణాలలో కొన్నింటిని మీతో పంచుకొంటూ, పరిశుద్ధాత్మను మీకు పరిచయం చేయగోరతాను.

### ఆయన ఒక వ్యక్తిత్వంగలవాడు

పరిశుద్ధాత్మ వ్యక్తిత్వంగలవాడని మొదటిగా నీ మనస్సులో నేను నొక్కి చెప్పనిమ్ము.

("వ్యక్తిలోని" "వ్యక్తిత్వాన్ని" నీ మనస్సులో తేటగా ఉంచుకో). యోహాను 16:13, 14లో (రెండు వచనాలలో మాత్రమే) పరిశుద్ధాత్మ 9 సార్లు సూచింపబడ్డాడు – ప్రతిసారి ఒక వ్యక్తిగతమైన సర్వనామంతో, పుంలింగం ఏకవచనంలో. ఆత్మ వ్యక్తియైయుండి, ఈ కార్యకలాపాలు వ్యక్తి చేయగలిగినవే అయ్యున్నాయి:

- ఆదరణ (యోహాను 14:26; KJV).
- బోధించును (యోహాను 14:26).
- సాక్ష్యమిచ్చును (యోహాను 15:26).
- ఒప్పుకొనజేయును (యోహాను 16:8; KJV).
- నడిపించును (యోహాను 16:13).
- ఆటంకపరచును (అపొస్తలుల కార్యములు (16:6, 7).
- సాక్ష్యమిచ్చును (రోమా 8:16; KJV).
- విజ్ఞాపణ చేయును (రోమా 8:27).
- పరిశోధించును (1 కొరింథీయులకు 2:10).
- మాట్లాడును (1 తిమోతి 4:1).

"బైబిలునందు పరిశుద్ధాత్మ దైవికమైన 'ఆయన' గానే బయలుపరచబడెను గాని, ఎన్నడూ మహిమపరచబడిన 'అది' అని బయలుపరచబడలేదు అని ఒక వ్యక్తి అన్నాడు. కేవలం ఒక ప్రభావముగా కాక, ఆయన సజీవమైన, చురుకైన వ్యక్తిగానే పలుకబడ్డాడు. ఆయన ఒక ప్రభావమైయుండడం కాదుగాని, గొప్ప ప్రభావముగలవాడై యున్నాడు. ఆయన కేవలం శక్తి కాదు ఆయన మహా శక్తిగలవాడైయున్నాడు." దీన్ని ఆలోచించు: కొన్ని విధానాలలో, పరిశుద్ధాత్మ నీవంటి ఒక వ్యక్తియైయున్నాడు నీవు దేవుని స్వరూపంలో చేయబడ్డావు దానిలో పరిశుద్ధాత్మ యొక్క స్వరూపంలో కూడ చేయబడ్డావని అందులో చేర్చబడింది (ఆదికాండము 1:26లో "మనము" అనే మాటను గుర్తించు). నీకువలె పరిశుద్ధాత్మకు ఈ క్రింది లక్షణాలున్నాయి:

- ఒక మనస్సు (రోమా 8:27).
- ఒక చిత్తము (1 కొరింథీయులకు 2:11).
- తెలివి (1 కొరింథీయులకు 12:11).
- ఉద్వేగము, ప్రేమ (రోమా 15:30).
- ఫీలింగ్స్. ఆయనను ఎదిరించవచ్చు (అపొస్తలుల కార్యములు 7:51), వ్యతిరేకంగా అబద్ధమాడవచ్చు (అపొస్తలుల కార్యములు 5:3), అవమానపరచబడవచ్చు (హెబ్రీయులకు 10:29). ఆయనను దూషించవచ్చు (మత్తయి 12:31). దుఃఖపరచవచ్చు (ఎఫెసీయులకు 4:30).

పరిశుద్ధాత్మ "ఎలా కన్పిస్తాడో" నీవు తెలిసికోగోరవచ్చు, కాని మరొక వ్యక్తిని ఎరగడానికి అది అతి ప్రాముఖ్యమైన సంగతి కాదు. ఒక ముఖాన్ని ఎరగడం కంటె ఆ

వ్యక్తి యొక్క హృదయాన్ని ఎరిగితే అతని గూర్చి మనం ఎరుగవచ్చు.

## ఆయన దైవికమైన వ్యక్తి

తరువాత, పరిశుద్ధాత్మ దైవికమైన వ్యక్తి అనే విషయాన్ని నేను నొక్కి చెప్పుతాను. ఆయన తండ్రివలెను, కుమారునివలెను ఉంటాడు. KJV అన్నట్టు ఆయన "దేవత్వంలో" ఒకడు (అపొస్తలుల కార్యములు 17:29; రోమా 1:20; కొలొస్సయులకు 2:9). దేవునికిని, క్రీస్తుకును ఏది ఆరోపించబడిందో పరిశుద్ధాత్మకును అదే ఆరోపించబడింది (యోబు 33:4; యోహాను 3:5, 6 చూడు); ఆయన వెలుగైయున్నాడు (లేక ప్రకాశమైయున్నాడు; 1 కొరింథీయులకు 2:9–11 చూడు); ఆయన ప్రేమయైయున్నాడు (రోమా 5:3–5; 15:30 చూడు). దైవికమైన ఆయన స్వభావ లక్షణాలలో కొన్నింటిని గమనించుదాం. ఆయన ఈలాగున వర్ణించబడ్డాడు ...


- నిత్యుడు (హెబ్రీయులకు 9:14).
- సర్వజ్ఞుడు (1 కొరింథీయులకు 2:10, 11).
- సర్వశక్తుడు (శక్తియు, పరిశుద్ధాత్మయు తరచుగా సంబంధం కలిగియున్నట్టు) (మీకా 3:8; అపొస్తలుల కార్యములు 1:8).
- సర్వ స్థలాల్లో ఉండగలడు (కీర్తన 139:7, 8).
- ఉపకారి (ఉత్తముడు) (నెహెమ్యా 9:20).

తండ్రి కుమారులతో పాటు పరిశుద్ధాత్మ మనలను చేశాడు, మనలను దీవిస్తాడు. దేవుని, క్రీస్తును గ్రహించడం కంటె పరిశుద్ధాత్మను గ్రహించడం కష్టమైయుండ కూడదు.

## ఆయన దైవికమైన వ్యక్తి: "ముగ్గురిలో" ఒకడు

చివరిగా, పరిశుద్ధాత్మ దైవికమైన వ్యక్తి: "ముగ్గురిలో" ఒకడు. "Trinity" అనేది బైబిలు పదము కాదు, కాని బైబిలు భావాన్ని అది వ్యక్తపరచుతోంది. "Trinity" అనేది "Tri [three]" "unity [one]." అంటే "ఒకటిలో ముగ్గురు" అని అర్థం.

తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు అనేవారు వ్యత్యాసమైన ముగ్గురు వ్యక్తులు (మత్తయి 3:16, 17; యోహాను 14:16, 17; మత్తయి 28:19; రోమా 15:30; 2 కొరింథీయులకు 13:14 చూడు).[1] అదే సమయంలో దేవుడు ఒక్కడే (ద్వితీయోపదేశ కాండము 6:4; "నామం" అనేది ఏక వచనంలో ఉండుటను మత్తయి 28:19లో గమనించు). దీనికి భూసంబంధమైన సమాంతరం ఏదీ ఉండదు. అయితే, ఏదైనా ఒక్కపై ఉండి అదే సమయములో ఒకటికంటే ఎక్కువైనదిగా ఉంటున్న విషయాన్ని అనేక ఉదాహరణలతో వివరించవచ్చు. ఉదాహరణకు త్రికోణం మూడు కోణములు గల ఒకే త్రికోణం.




మరొక ఉదాహరణ కొన్నిసార్లు వాడబడింది వివాహం. వివాహమందు యిద్దరు ఏక శరీరమైయుందురు (ఆదికాండము 2:24; మత్తయి 19:5, 6; ఎఫెసీయులకు 5:31). భార్యభర్తలు ఏక శరీరమైయుంటారు, అదే సమయంలో యిద్దరు వేరుగా నిలిచియుంటారు.

దేవత్వంలోని ముగ్గురు వ్యక్తులు – సారములోను, ఉద్దేశంలోను ఒకటైయుంటారు, అయితే వారిలో ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా పని చేసే పరిధి కలిగియుంటారు. తండ్రి సంకల్పించేవాడు, కుమారుడు అమలుచేసేవాడు, పరిశుద్ధాత్మ నిర్వహించువాడు (క్రమ పరచువాడు) అని ఒక రచయిత అన్నాడు. తండ్రి శిల్పియని, కుమారుడు నిర్మాణకుడని, పరిశుద్ధాత్మ సమాప్తి చేయువాడని మరొకడు సూచించాడు. ఉదాహరణకు, భౌతిక సృష్టిని తండ్రి నిశ్చయముగా ప్లాన్ చేశాడు. అయితే హెబ్రీయులకు 1:2 మరియు యోహాను 1:3 బోధించేదేమంటే, సమస్తం కుమారుని ద్వారా చేయబడ్డాయి, మరియు ఆదికాండము 1:2 పరిశుద్ధాత్మయు పని జరిగించునట్టును చెప్పబడింది (కీర్తన 104:30 చూడు).

"ఆత్మ సంబంధమైన సృష్టికి" సంబంధించి (సంఘు/రాజ్య స్థాపన, సువార్త ప్రకటించ డానికి సంబంధించి) దేవుడు సంకల్పించాడు (ఎఫెసీయులకు 3:10, 11), క్రీస్తు సంకల్పాన్ని జరిగించాడు (యోహాను 4:34; 5:19; 8:28; 12:49), పరిశుద్ధాత్మ "ఆర్గనైజ్" చేస్తున్నట్టు చెప్పవచ్చు. ఆయన కన్య గర్భ జన్మయందును చురుకుగా పని చేశాడు. సుమెయోను అన్నాను ప్రేరేపించడం – బాప్తిస్మమిచ్చు యోహాను పని, యేసు బాప్తిస్మమందు ఆయనను గుర్తించడం, యేసును అరణ్యంలోనికి తీసుకొనిపోవడం, ప్రభువు యొక్క అద్భుతమైన పరిచర్యలో పరిశుద్ధాత్మ పనియుంది. సంఘు/రాజ్య స్థాపన పెంతెకొస్తు దినాన అపొస్తలులను ప్రేరేపించడం, క్రొత్త నిబంధన లేఖకులచే జనులు రక్షింపబడేలా సువార్త సందేశాన్ని రికార్డు చేయించడం లాంటి పనులు పరిశుద్ధాత్మ చేశాడు. మన రక్షణకు సంబంధించినంతమట్టుకు, దేవుడు యోచించాడు, క్రీస్తు జరిగించాడు, పరిశుద్ధాత్మ నేర్పించాడు.

## ముగింపు

పరలోకమందు పరిశుద్ధమైన ముగ్గురు ప్రసన్నతలో మనం చలికాచుకునేవరకు

పరిశుద్ధాత్మను గూర్చి మనకు అంతగా తెలియదు. ఏదియెలాగున్నా, మనం ఏమి ఎరుగగలమో, అది మనము తెలిసికోవాలి. ఆత్మనుగూర్చియు నేడు ఆయన పనులను గూర్చియు ఎక్కువగా నేర్చుకొనడానికి రోమా 8 విలువైన మూలమైయుంది.

---

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

ఈ ప్రసంగం తరువాత, క్రీస్తులోనికి నీవు జనులను ఆహ్వానించినట్టయితే, నీ శ్రోతలు రక్షణలో తండ్రి, కుమారులు ఎంత అభిలాష కలిగియున్నారో, పరిశుద్ధాత్మయు అంతే అభిలాష కలిగియున్నాడు (ప్రకటన 22:17 చూడు). తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామంలో బాప్తిస్మం పొందమని పాపులను కోరు (మత్తయి 28:19).

---

సూచన

[1]రోమా పత్రిక మీద వరుస పాఠాలలో భాగంగా దీన్ని వాడితే, రోమా 8 దేవత్వంలోని ముగ్గురు వ్యక్తులను సూచిస్తున్నట్టు నీవు చెప్పవచ్చు (9, 11 వచనాలు చూడు).